## క్లుప్తంగా

### గరిడేపల్లి ఎంపీడీఓగా సరోజ



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎంపీడీఓ సరోజ

గరిడేపల్లి : గరిడేపల్లి ఎంపీడీఓగా ఆర్.సరోజ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గరిడేపల్లి ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా శ్యాంసుందర్‌రెడ్డి ఉండగా ఆయన స్థానంలో నల్లగొండ జిల్లా నేరేడుగొమ్మలో ఎంపీడీఓగా విధులు నిర్వర్తించిన సరోజ బదిలీపై ఇక్కడకు వచ్చారు.

### నేరేడుచర్ల ఎంపీఓగా హరిసింగ్



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎంపీఓ హరిసింగ్

నేరేడుచర్ల : నేరేడుచర్ల మండల పంచాయతీ అధికారిగా జి.హరిసింగ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ ఎంపీఓగా పనిచేస్తున్న విజయకుమారి నడిగూడెంకు బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో మోతె మండల పంచాయతీ అధికారిగా పని చేస్తున్న హరిసింగ్ ఇక్కడికి బదిలీపై వచ్చారు.

### నడిగూడెం ఎంపీఓగా విజయకుమారి

నడిగూడెం : నడిగూడెం మండల పంచాయతీ అధికారిగా ఇ.విజయ గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. నేరేడుచర్ల మండలం నుంచి ఆమె బదిలీపై ఇక్కడకు వచ్చారు.

### చౌటపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా వెంకటేశ్వర్లు

మఠంపల్లి : మండలంలోని చౌటపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా గ్రేడ్‌- 2 సెక్రటరీ మద్దుల వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలు స్వీకరించారు. బక్కమంతులగూడెం నుంచి ఆయన సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడకు వచ్చారు. బదిలీ ఉత్తర్వులను మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓకు అందజేశారు.

### ఇనాం భూముల సమస్య పరిష్కరించాలి



అర్చక సంఘం సమావేశంలో మాట్లాడుతున్న అనంతకృష్ణమాచార్యులు

చిలుకూరు : అర్చక ఇనాందారుల భూ సమస్యను పరిష్కరించాలని చిలుకూరు చెన్నకేశవ దేవస్థాన ప్రధాన అర్చకుడు సిరికొండ అనంత కృష్ణమాచార్యులు కోరారు. బుధవారం హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్‌లో గల చంద్రపురి కాలనీ వైష్ణవ భవన్‌లో జరిగిన రాష్ట్ర అర్చక ఇనాందారుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇనాం భూముల సమస్యను తెలంగాణ రాష్ట్ర అర్చక సంఘం సభ్యుడు కారంపూడి నరసింహాచార్యులు, చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకుడు రంగరాజన్, కమిటీ సభ్యులు ఆత్రేయబాబు, బుర్ర వాసుదేవాచార్యులు, పద్మనాభంల దృష్టికి తీసుకెళ్లినట్లు గురువారం స్థానిక విలేకరులకు తెలిపారు. తమకు వంశపారంపర్యంగా వస్తున్న ఇనాం భూములను తమకే చెందేటట్లు చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

### ఉపాధ్యాయుడు సత్యనారాయణకు సన్మానం



సత్యనారాయణను సన్మానిస్తున్న ఎంఈఓ ఛత్రునాయక్, తదితరులు

గరిడేపల్లి : విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుడు అండె సత్యనారాయణ సేవలు ప్రశంసనీయమని ఎంఈఓ ఛత్రునాయక్ అన్నారు. గరిడేపల్లి మండలంలోని పొనుగోడు గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు అండె సత్యానారాయణ పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని గురువారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సరోజినిపిచ్చిరెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి.నాగమణి, నర్సకుమారి, వెంకటరెడ్డి, సందీప్, బసవ కోటేశ్వరరావు, కృష్ణారెడ్డి, పోకల సుధాకర్, రాజశేఖర్ పాల్గొన్నారు.

### 'నాసిరకంగా మేజర్ కాలువ లైనింగ్ పనులు'

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలంలోని చింతిర్యాల మేజర్ కాలువ పనులు నాసిరకంగా చేపడుతున్నారని ప్రజా కళాకారుడు బాదె నరసయ్య, ఓయూ జేఏసీ నాయకుడు సోమగాని నరేందర్‌గౌడ్ ఆరోపించారు. గురువారం చింతలపాలెం మండలంలోని పీక్లానాయక్ తండా వద్ద జరుగుతున్న కాలువ పనులను వారు పరిశీలించి మాట్లాడారు. క్వాలిటీ కంట్రోల్, నీటి పారుదల అధికారులు కాలువ పనుల నాణ్యతను పరిశీలించాలని కోరారు. కార్యక్రమంలో సైదానాయక్ తదితరులు ఉన్నారు.

# మాటేసి.. మందపై దాడులు

**పొలాల్లో కుక్కల స్వైరవిహారం**
- మేతకెళ్లిన గొర్రెలు, మేకలపై నిత్యం శునకాల దాడి
- వందకి పైగా గొర్రెల మృత్యువాత
- నియంత్రించాలని వేడుకుంటున్న జీవాల పెంపకందారులు



రామాపురం రోడ్డులోని వ్యవసాయ భూమిలో గుంపులుగా తిరుగుతున్న కుక్కలు



ఆర్లెగూడెంలో బీడు భూమిలో మేస్తున్న గొర్రెలు, మేకలు

చిలుకూరు : మండలంలోని పలు గ్రామాల్లో గల వ్యవసాయ భూముల్లో కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. గుంపులుగా తిరుగుతూ మేతకెళ్లే మూగజీవాలపై మాటు వేసి దాడి చేస్తున్నాయి. దీంతో నిత్యం గొర్రెలు, మేకలు కుక్క కాటుకు బలి అవుతుండడంతో గొర్రెల పెంపకందారులు తీవ్రంగా నష్ట పోతున్నారు. కుక్కలను నియంత్రించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు, మండల స్థాయి అధికారులకు అనేకసార్లు వేడుకున్నా వారు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా ఆర్లెగూడెం, రామ్‌చంద్రానగర్, రామాపురం, చిలుకూరు, బేతవోలు, దూదియాతండా గ్రామాల్లోని పొలాల్లో కుక్కల సంచారం ఎక్కువగా ఉందని వారు చెబుతున్నారు.

**100కి పైగా గొర్రెలు మృత్యువాత**

ప్రస్తుతం వర్షాలు కురుస్తుడడంతో బీడు భూముల్లో పచ్చిగడ్డి సమృద్ధిగా ఉంది. గొర్రెల పెంపకందారులు గొర్రెలను మేత కోసం తోలుకెళ్తున్నారు. కుక్కలు గుంపులుగా పొలాల్లో తిరుగుతూ మాటు వేసి మూగజీవాలపై దాడులు చేస్తున్నాయి. కుక్కలు ఒక్కసారిగా దాడి చేస్తుడడంతో గొర్రెలు చిన్నాభిన్నం కావడమే కాక, దాడికి గురైన జీవాలు మృతి చెందుతున్నాయని పెంపకందారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకేసారి అయిదు నుంచి పది కుక్కలు వస్తుండడంతో గొర్రెల కాపాలాదారులు సైతం ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది. గొర్ల వద్ద ఒక్కరే ఉంటుండంతో భయాందోళన చెందుతున్నారు. గొర్రెల మందపై ఒక్కసారిగా దాడి చేసి కనీసం నాలుగైదు గొర్రెలను కరుస్తున్నాయని చెబుతున్నారు. కుక్కల కరిచిన కొద్దిసేపటికే జీవాలు మృత్యువాత పడుతున్నాయని అంటున్నారు. ఆర్లెగూడెం, చిలుకూరు, బేతవోలు, రామాపురం తదితర గ్రామల్లో ఇటీవల కాలంలో 100కు పైగా గొర్రెలు కుక్కల దాడికి బలి అయ్యాయని.. సంబంధిత అధికారులు స్పందించి కుక్కలను నియంత్రించి తమను ఆదుకోవాలని గొర్రెల పెంపకందారులు వేడుకుంటున్నారు.

**కుక్కల బెడదను నియంత్రించాలి**



వ్యవసాయ భూముల్లో కుక్కలు గుంపులుగా తిరుగుతూ జీవాలపై దాడులు చేస్తున్నాయి. దీంతో గొర్రెలను మేతకు తోలుకెళ్లాలంటే కుక్కలకు భయపడాల్సి వస్తోంది. ఇప్పటికే మావి, మాకు తెలిసిన వారివి 10 గొర్రెలు కుక్కకాటుకు బలయ్యాయి. ఈ విషయాన్ని గ్రామ కార్యదర్శికి చెప్పినా పట్టించుకోవడం లేదు. కుక్కలను నియంత్రించడానికి డబ్బులు కూడా ఇస్తామని చెప్పాం. అధికారులు స్పందించి కుక్కల బెడదను నియంత్రించాలి.

– వీరబోయిన ధనయ్య, గొర్రెల యజమాని, ఆర్లెగూడెం

# విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



మునగాల శివారులోని సంపదవనంలో మొక్క నాటుతున్న కలెక్టర్



నడిగూడెం : కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

నడిగూడెం : అధికారులు, సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. గురువారం నడిగూడెం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి, తహసీల్దార్ కార్యాలయం, కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాల, ఎరువుల దుకాణం, సాగర్ కాల్వ కట్టపై సంపద వనాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి బయటకు వస్తున్న సమయంలో ఆలస్యంగా వస్తున్న వైద్యాధికారి విద్యాసాగర్‌పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం సంపద వనాలను పరిశీలించి వాటి పెంపకంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత టీఏ, ఏపీఓలకు షోకాజు నోటీసులు ఇవ్వాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. తదనంతరం కస్తూరిబాభా గాంధీ బాలికల గురుకుల పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. కస్తూరిబా గాంధీ బాలికల గురుకులలో 10వ తరగతి విద్యార్థులను బయాలాజికల్ సైన్స్‌పై ప్రశ్నలు అడిగారు. మౌలిక సౌకర్యాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు పెట్టే భోజనం పరిశీలించి మెనూ ప్రకారం భోజనం పెట్టాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసి ఎరువులు నిల్వల రిజిస్టర్‌లను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీఓ ఎస్‌డీ.ఇమామ్, ఇన్‌చార్జ్ ఏఓ రజిని, ఎంపీఓ దుర్గాప్రసాద్, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

**మొక్కల సంరక్షణ బాధ్యత అధికారులదే**

మునగాల(కోదాడ): సంపద వనాల్లో మొక్కల సంరక్షణ బాధ్యత అధికారులదేనని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. గురువారం మునగాల మండలంలోని కృష్ణానగర్, బరాఖత్‌గూడెం లో పర్యటించారు. కృష్ణానగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాన్ని, పల్లె ప్రకృతి వనాన్ని, మునగాల శివారులో సంపదవనాన్ని పరిశీలించారు. సంపద వనంలో మొక్కలు నాటారు. సంపదవనాలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కలెక్టర్ వెంట ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, తహసీల్దార్ వి.ఆంజనేయులు, ఏపీఓ శైలజ, ఈసీ శ్రీధర్, టీఏ శేఖర్, కృష్ణానగర్, బరాఖత్‌గూడెం గ్రామాల పంచాయతీ కార్యదర్శులు నర్రా అనిత, జి.వెంకటేశ్వర్లు ఉన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా

- ట్రాన్స్ డీఈ వెంకటకృష్ణయ్య



విద్యుత్ వినియోగదారులతో మాట్లాడుతున్న ట్రాన్స్‌కో డీఈ వెంకటకృష్ణయ్య

నేరేడుచర్ల : విద్యుత్ వినియోగదారులు సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని విద్యుత్ డీఈ వెంకటకృష్ణయ్య అన్నారు. గురువారం నేరేడుచర్లలో వివిధ అసోసియేషన్లు, విద్యుత్ వినియోగదారులతో ముఖాముఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో లోఓల్టేజీ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ల ఫీజ్‌లు పోతే సరఫరా సక్రమంగా కావడం లేదని, లైన్‌మెన్ దృష్టికి తీసుకెళ్తే సరిగా స్పందించడం లేదని పలువురు వినియోగదారులు డీఈ దృష్టికి తీసుకురాగా, కొంత సిబ్బంది కొరత ఉందని, ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానన్నారు. ఈ సమావేశంలో ట్రాన్స్ ఏడీఈ సక్రునాయక్, ఏఈలు పందిరి శ్రీనివాస్, నర్సింహానాయక్, నగేష్, వివిధ అసోసియేషన్లు, ప్రైవేటు విద్యా సంస్థల యాజమానులు రాచకొండ రాంమోహన్‌రావు, పొలిశెట్టి వినయ్‌కుమార్, అలక సైదిరెడ్డి, మాశెట్టి మోహన్, సోమప్ప ఆలయ చైర్మన్ సత్యనారాయణ ఉన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు



మునగాల : నర్సింహులగూడెంలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది, చిన్నారులు



నేరేడుచర్ల : తల్లిపాల ఆవశ్యకతను వివరిస్తున్న డాక్టర్ నాగిని

మునగాల : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం- 4, నర్సింహులగూడెంలోని అంగన్‌వాడీ కేంద్రం- 1తో పాటు మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ర్యాలీలు తీశారు. గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. ఆయా కార్యక్రమాల్లో అంగన్‌వాడీ టీచర్లు సృజనారాణి, గన్నవరపు సంధ్యారాణి, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయుడు బాలు, అంగన్‌వాడీ ఆయా అనసూయ, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

**తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం**

నేరేడుచర్ల : తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యమని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నాగిని అన్నారు. గురువారం నేరేడుచర్ల పీహెచ్‌సీలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో ఆమె మాట్లాడారు. తల్లిపాల ఆవశ్యకతను వివరించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, ఎంపీహెచ్‌ఎస్‌లు ధనమ్మ, వెంకటేశ్వర్లు, ఆరోగ్య సిబ్బంది పుష్పావతి, నరసమ్మ, వెంకటరమణ, ఉపేంద్ర, సరిత, గర్భిణులు, రేణుక, గౌతమి, వెంకటమ్మ, రమణ ఉన్నారు.

**తల్లిపాలతో బిడ్డకు నిరోధక శక్తి**

మేళ్లచెరువు : మండలంలోని రామాపురంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మహ్మద్ హబీబ్‌నిషాబేగం మాట్లాడారు. తల్లిపాలతో పిల్లలకు రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అంగన్‌వాడీ టీచర్లు సునీత, శ్రీవిద్య, లక్ష్మి, రాధమ్మ, వెంకటరమణ, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, బాలింతలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

**తల్లిపాలను మించిన దివ్య ఔషధం లేదు**

గరిడేపల్లి : తల్లిపాలను మించిన దివ్య ఔషధం మరొకటి లేదని, ప్రతి తల్లి బిడ్డకు తల్లిపాలను తాగించాలని అంగన్‌వాడీ టీచర్ పోకల వెంకమ్మ తల్లులను కోరారు. గురువారం మండలంలోని గానుగబండ గ్రామంలో తల్లిపాల వారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఆశా వర్కర్స్ పోలె కాంతమ్మ, పంగ శివమ్మ, ఆయా గోవిందమ్మ, గ్రామ పెద్దలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

**తల్లిపాలు బిడ్డకు అమృతం**

హుజూర్‌నగర్ : తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని అంగన్‌వాడీ టీచర్ ఆకుల రజని అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లోని 5వ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవం నిర్వహించారు. బాలామృతం అందించారు. ఆశా వర్కర్ సుజాత, ఆర్‌పీలు మాధవి, మారెమ్మ, తల్లులు కాజు మంజు, శారద, అన్నపూర్ణ, లక్ష్మి, వీర కుమారి, ఆయా ఉమ తదితరులు పాల్గొన్నారు.

### కార్పెంటర్స్ సంఘం నూతన కమిటీ ఎన్నిక



నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని లింగగిరి రోడ్డులో గల శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ఆవరణలో పట్టణ కార్పెంటర్స్ సంఘం సర్వసభ్య సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా చేపూరి నరసింహాచారి, రాగి శ్రీనివాసాచారి, అధ్యక్షుడిగా గోధూరి బ్రహ్మచారి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పెద్దోజు సూర్యనారాయణచారి, ప్రధాన కార్యదర్శిగా దేసోజు ఉపేంద్రాచారి, కోశాధికారిగా పాలోజు వీరాచారి, సహాయ కార్యదర్శులుగా శ్రీపాద నరసింహాచారి, చింతోజు శివ, సూరోజు శ్రావణ్, చికాకుల హరీష్, రాగి రాజశేఖర్, మోత్కూరి సంపత్, ప్రచార కార్యదర్శులుగా లింగగిరి దుర్గా, రుద్రోజు శ్రీనివాసచారి, చల్లాల శ్రీనివాసచారి, బసవోజు విజయ్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో తాళ్లూరి హనుమాచారి, శ్రీపాది రంగయ్య, చామర్తి నాగాచారి, బంగారు బ్రహ్మచారి, గోధూరి వెంకటనారాయణ, ఆనపు శ్రీనివాసాచారి, బసవోజు శంకర్, కేశవరపు బ్రహ్మచారి, చికాకుల రామ్మూర్తి, లంకలపల్లి నరసింహాచారి, చల్లాల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

### మహిళలను అవమానించడం విచారకరం

హుజూర్‌నగర్ : అసెంబ్లీ సభ సాక్షిగా మహిళలను అవమానించడం విచారకరమని బీఆర్‌ఎస్ మహిళా నాయకురాళ్లు అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన బీఆర్‌ఎస్ పార్టీ మహిళా సభ్యుల సమావేశంలో వారు మాట్లాడారు. సీఎం మహిళలకు క్షమాపణ చెప్పాలని కోరారు. మహిళా నాయకురాళ్లు వి.రత్నకుమారి, డి.హుస్సేనమ్మ, పి.ఉష, ఎన్.లక్ష్మి, జి.భవాని, వి.నాగమణి పాల్గొన్నారు.

### సీఎం క్షమాపణ చెప్పాలి

గరిడేపల్లి : ఆడబిడ్డలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి వారికి క్షమాపణ చెప్పాలని బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. గురువారం గరిడేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు రాంసైదులు, బాణావత్ రామారావునాయక్, రమావత్ అశోక్, ఇంతియాజ్, నాగేశ్వర్‌రావు, రాం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### సీఎస్‌సీ సెంటర్ ప్రారంభం

చిలుకూరు : మండలంలోని నారాయణపురం గ్రామంలో మండల మహిళా సమాఖ్య నుంచి మంజురైన కామన్ సర్వీస్ సెంటర్‌ను గురువారం నిర్వాహకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ తమ్మనబోయిన శంకర్, బూర లక్ష్మీనారాయణ, నిర్వాహకులు దేశబోయిన జానకిరాములు, గ్రామపెద్దలు ధనమూర్తి, రామయ్య, బాబు, మట్టయ్య, మొహిన్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పుపై ఎమ్మార్పీఎస్ సంబరాలు



కోదాడరూరల్ : సంబరాల్లో పాల్గొన్న టీఎమ్మార్పీఎస్ నాయకులు



హుజూర్‌నగర్‌లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మునగాల : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితమే నేటి ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణ అని మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు మాదిగ అన్నారు. ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును హర్షిస్తూ గురువారం మునగాల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ర్యాలీ తీశారు. బాబు జగ్జీవన్‌రామ్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంఎస్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎంఎస్‌పీ మండల అధ్యక్షుడు ఎల్.శ్రీనివాస్ మాదిగ, మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర నాయకులు ఏపూరి పర్వతాలు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పాతకొట్ల నాగరాజు, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు, పచ్చిగోళ్ల శ్రీకాంత్, గుడిపాటి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

**మంద కృష్ణ పోరాటానికి ఫలితం దక్కింది**

కోదాడరూరల్ : ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు అనుకూలంగా తీర్పు ఇవ్వడం పట్ల కోదాడలో పలు ఎమ్మార్పీఎస్ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహం వద్ద బాణసంచా కాల్చి స్వీట్లు పంచారు. అనంతరం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణపై మంద కృష్ణమాదిగ చేస్తున్న పోరాటానికి ఫలితం దక్కిందని అన్నారు. బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ నాయకులు గాలి శ్రీనివాస్‌నాయుడు, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, రాము, సత్యరాజు, భూక్యా రవినాయక్, మోషయ్య, కృష్ణ ఉన్నారు.

**తెలంగాణ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..**

తెలంగాణ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బచ్చలకూర నాగరాజు ఆధ్వర్యంలో కోదాడలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సంబరాలు నిర్వహించారు. గంధం రంగయ్య, కాంపాటి శ్రీను, గంధం యాదగిరి, గంధం పాండు, కర్ల కాంతారావు, చీమ శ్రీను, సిద్దెల రాంబాబు, కందుల శ్రీను, కలకొండ ఆదినారాయణ తదితరులు ఉన్నారు.

**టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..**

టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద సంబరాలు నిర్వహించారు. నడిగూడెం మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతిమధుబాబు, గంధం యాదగిరి, గంధం పాండు, గంధం రంగయ్య, బాణాల అబ్రహం ఉన్నారు.

**సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం**

నేరేడుచర్ల : ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయమని పీఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు అన్నెపంగ సైదులు మాదిగ అన్నారు. గురువారం నేరేడుచర్లలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించి మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు ఇంజమూరి శ్రీకాంత్, మండల అధ్యక్షుడు చిలక బాబు, పాలకీడు మండల అధ్యక్షుడు జీవరత్నం, సందీప్, రాం, నగేష్, శ్యాం తదితరులు ఉన్నారు.

చిలుకూరు : ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అవసరమేనని సుప్రీంకోర్టు తీర్పు వెలువరించడాన్ని హర్షిస్తూ గురువారం చిలుకూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు వడ్డేపల్లి కోటేష్, మల్లెపంగు సూరిబాబు మాదిగ, సిద్దెల శ్రీను, రామకృష్ణ, యల్లయ్య, వీరబాబు, రామారావు, బాలు, ఉపేందర్, చిరంజీవి, నాగేష్, లక్ష్మయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**సుదీర్ఘ పోరాట ఫలితమే సుప్రీంకోర్టు తీర్పు**

హుజూర్‌నగర్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ నేతృత్వంలో 30 ఏళ్ల పాటు సాగిన సుదీర్ఘ పోరాట ఫలితంగా సుప్రీం కోర్టు తీర్పు వచ్చిందని పట్టణ అంబేద్కర్ కమిటీ అధ్యక్షుడు మీసాల శరత్ అన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం హుజూర్‌నగర్‌లో పట్టణ అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో మంద కృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ జెడ్పీటీసీ గల్లా వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ నాయకులు బయ్యారపు రామారావు, మంద వెంకటేశ్వర్లు, మీసాల కిరణ్, బి.రవీందర్, విశాఖ, పి.క్రాంతికుమార్, ఎం.సురేష్, జి.బాబురావు, కె.రాము, ఎం.వీరబాబు, ఎం.లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మోతె : ఎస్సీ వర్గీకరణపై సుప్రీకోర్టు తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మోతె మండల కేంద్రంలో గురువారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మారపంగు రామాంజి, జిల్లపల్లి లెనిన్, బొర్ర మధుసుదన్, వెంకన్న, లక్ష్మణ్, శివకృష్ణ, మాల్సూర్, రాములు, జనార్దన్, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

**సుప్రీంకోర్టు తీర్పు చరిత్రాత్మక నిర్ణయం**

మునగాల : ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణ న్యాయమేనని సుప్రీంకోర్టు తీర్పు చరిత్రాత్మక నిర్ణయమని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీ సంక్షేమ సంఘం.. జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి మద్దతు తెలిపిందని తెలిపారు. 30 ఏళ్లుగా మంద కృష్ణ మాదిగ అలుపెరుగని పోరాట ఫలితంగానే న్యాయం జరిగిందని తెలిపారు. తెలుగు రాష్ట్రాలు రిజర్వేషన్ బిల్లులను వెంటనే అమలు చేయాలని రామకృష్ణయాదవ్ డిమాండ్ చేశారు.

నడిగూడెం : ఎస్సీల వర్గీకరణకు సుప్రీంకోర్టు సానుకూల తీర్పునివ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం నడిగూడెంలో ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్, ఎంఎస్‌పీ, ఎంఎస్‌ఎఫ్‌ల ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. నాయకులు మిట్టగణుపుల మోష, పాతకొట్ల శ్రీనివాస్, పాతకొట్ల ప్రకాష్, పందిటి నవీన్‌కుమార్, వేపూరి సుధీర్, నాగేశ్వరరావు, నాగార్జున్, సతీష్ పాల్గొన్నారు.

మఠంపల్లి : ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇవ్వడం పట్ల హర్షిస్తూ మఠంపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. పీఏసీఎస్ మాజీ చైర్మన్ దైదా రాయలు, నాయకులు పకర సాదు, బాబు, విజయ్, సతీష్, జయరాజు, నరసయ్య, వెంకటేశ్వర్లు, రాంబాబు, కిషోర్, శ్రీను తదితరులు ఉన్నారు.

గరిడేపల్లి : ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం గరిడేపల్లి మండల కేంద్రంలో జైభీమ్ షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. రవి, నాగార్జున, శేఖర్, పవన్, గురేష్, వెంకటేష్, సైదులు, వేణు, దావీదు, వినోద్, రాంబాబు, రామకృష్ణ, శ్రీను, మహేష్, నాగరాజు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

**మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం**

గరిడేపల్లి : ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును హర్షిస్తూ గురువారం గరిడేపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పిచ్చయ్య, భిక్షం, మాచర్ల రవి తదితరులు పాల్గొన్నారు.



మునగాలలో..



గరిడేపల్లిలో..



నడిగూడెం : పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు



మఠంపల్లి : కేక్ కట్ చేస్తున్న నాయకులు



నేరేడుచర్లలో..



చిలుకూరులో..

# అమరవీరుల త్యాగాలు మరువలేనివి



అమరవీరుల సంస్మరణ సభలో మాట్లాడుతున్న బుర్రి శ్రీరాములు

మునగాల : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రజల పక్షాన పోరాడి అమరులైన వారి త్యాగాలు మరువలేనివని, వారి ఆశయసాధనకు కృషి చేయాలని సీపీఎం సీనియర్ నాయకుడు బుర్రి శ్రీరాములు అన్నారు. గురువారం మునగాల మండలంలోని కలకోవలో నిర్వహించిన అమరవీరుల సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సాయుధ రైతాంగ పోరాటంలో ఈ పరగణా ప్రాంత తొలి అమరుడు సీమ గుర్వయ్య నుంచి నేటి వరకు ఎంతోమంది ఎర్రజెండా నాయకత్వంలో అనేక పోరాటాలు చేసి ఎర్రజెండాను నిలబెట్టారని తెలిపారు. సీపీఎం సీనియర్ నాయకుడు అనంతుల గుర్వయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య, కార్యదర్శివర్గ సభ్యుడు బచ్చలకూరి స్వరాజ్యం, వీరబోయిన వెంకన్న, పార్టీ సీనియర్ నాయకులు గోగినేని వెంకటరెడ్డి, మండల కమిటీ సభ్యులు మండవ వెంకటాద్రి, కుంభజడ వెంకటకోటమ్మ, సుంకర పిచ్చయ్య, శాఖ కార్యదర్శులు వెంకన్న, ధర్మరాజు, లింగయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ నాయకుడు మృతి



గురువారెడ్డి (ఫైల్)

మఠంపల్లి : కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, రఘునాథపాలెం గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు రెడబోతుల గురువారెడ్డి (75) బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం గురువారెడ్డి మృతదేహాన్ని మాజీ ఎంపీపీ తిరుమలశెట్టి అప్పయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్యా మంజీనాయక్, పీసీసీ సభ్యుడు దొంగరి వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రయ్యలు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో నాయకులు నిజాం, నరసింహారావు, రవీందర్‌రెడ్డి, మంగిరెడ్డి, నాగుల్‌మీరా, లక్ష్మయ్య, వెంకటసుబ్బయ్య, శ్రీను, తదితరులు ఉన్నారు.